
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

రంగారెడ్డి

5 జిల్లా వార్తలు

ఆదివారం 10 ఆగస్టు 2025



ఇంటింటా ఆనందాల 'రాఖీ'

అన్నా చెల్లెళ్ల.. అక్కా తమ్ముళ్ల ఆత్మీయతకు, అనురాగానికి, అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలను శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మెట్టినిల్లు నుంచి పుట్టినింటికి వచ్చిన ఆడపడుచులు తమ సోదరులకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి ప్రేమానురాగాలను చాటుకున్నారు. సోదరులు తమ తోబుట్టువులకు కొత్తబట్టలు, కానుకలు అందజేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. రాజకీయ నాయకులు, అధికారులకు పలువురు చిన్నారులు, మహిళలు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. - ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, ఆగస్టు 9



ఆమనగల్లు : రాఖీ వేడుకల్లో తోబుట్టువుల ఆనందం



మొయినాబాద్ రూరల్ : సోదరులకు రాఖీ కడుతున్న చిన్నారి

కొమురం భీం జీవితం

స్ఫూర్తిదాయకం

- డీటీడీవో రామేశ్వరి దేవి



కొమురం భీం సంస్మరణ సభలో డీటీడీవో రామేశ్వరిదేవి

కడ్తాల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి) : కొమురం భీం పోరాట పటిమ, జీవితం గిరిజన జాతులకు స్ఫూర్తిదాయకమని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరి దేవి అన్నారు. గిరిజన, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తుందని చెప్పారు. కడ్తాల మండలం మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో శనివారం కొమురం భీం సంస్మరణ సభ, ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హెచ్‌డబ్ల్యూవో బాల్‌రాజ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి డీటీడీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, హెచ్‌డబ్ల్యూవోలు, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కొమురం భీం చిత్రపటానికి డీటీడీవో, అధికారులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రామేశ్వరి దేవి మాట్లాడుతూ కొమురం భీం ధైర్య సాహసాలు అందరికీ ఆదర్శమన్నారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆదివాసీల జీవితాల్లో వెలుగులు, ధైర్యాన్ని నింపిన కొమురం భీం చిరస్మరణీయుడన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పాపయ్య, హెచ్‌డబ్ల్యూవోలు గోపాల్, రామచంద్రయ్య, రాములు, ఏటీడీవో వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పశువుల దాహం తీరేదెలా?

- నీరు లేక నిరుపయోగంగా తొట్టెలు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు



కుర్మిద్దలో శిథిలమైన నీటితొట్టె

యాచారం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): యాచారం మండలంలో ఏర్పాటు చేసిన నీటి తొట్టెలలో నీరు నింపక నిరుపయోగంగా మారాయి. దీంతో మూగజీవాలు దాహంతో అల్లాడుతున్నాయి. కొన్ని గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్టెలు శిథిలమైనా వాటికి మరమ్మతులు చేయించడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు వాపోతున్నారు. చిన్నతూండ్ల, తాటిపర్తి, గొల్లగూడలో శిథిలమైన నీటితొట్టెలను పూర్తిగా తొలగించారు. మేడిపల్లి, కుర్మిద్ద, మల్కీజ్‌గూడ, కొత్తపల్లి, తక్కళ్లపల్లి, మాల్, ధర్మన్నగూడ, చౌదర్‌పల్లి, మంతన్‌గౌరెల్లి, నల్లవెల్లి గ్రామాలలో శిథిలమైన నీటి తొట్టెలకు మరమ్మతులు చేయించడం లేదు. నీటి తొట్టెలలో నీరు లేక పశువులు, మేకలు, గొర్ల దప్పిక తీర్చడానికి రైతులు బోరుబావుల వద్దకు తోలుకుపోతున్నారు. ఇప్పటికైనా వాటికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

రైతు వేదిక.. నిర్వహణ వేదన!

రైతు వేదికల నిర్వహణ వ్యవసాయ విస్తరణాధికారులకు గుదిబండగా మారింది. రైతులకు సేవలు మరింత చేరువ చేసే క్రమంలో గత ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించింది. వీటి నిర్వహణకు ఏళ్ల తరబడి నిధులు విడుదల చేయకపోవడంతో కోట్ల రూపాయల బకాయిలు పేరుకు పోయాయి. ఫలితంగా వీటి నిర్వహణ గాలిలో దీపంలా మారింది. దీంతో ఏఈవోలు సొంత డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

35 నెలలుగా విడుదల కాని నిధులు

- రూ.కోట్లల్లో పేరుకుపోయిన బకాయిలు
- గుదిబండగా మారిన వసతుల కల్పన
- వీడియో కాన్ఫరెన్స్‌లతో అదనపు భారం
- చేతి నుంచి ఖర్చు చేస్తున్న ఏఈవోలు



యాచారం రైతు వేదిక



రంగారెడ్డి అర్బన్ / యాచారం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 83 రైతు వేదికలను నిర్మించేందుకు ప్రభుత్వం రూ.18.26 కోట్లు మంజూరు చేసింది. ఒక్కో రైతు వేదిక నిర్మాణానికి రూ.22 లక్షల వరకు ఖర్చు చేశారు. 150 నుంచి 200 మంది కూర్చునే సామర్థ్యంతో వేదికలను నిర్మించారు. టేబుళ్లు, కుర్చీలు, మైక్ సిస్టంతో పాటు పలు సామగ్రిని సమకూర్చింది. ఏఈవో, రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ కోసం రెండు గదులు, రైతుల సమావేశం కోసం ఒక మీటింగ్ హాలుతో కూడిన రైతు వేదికలను నిర్మించారు. వ్యవసాయ శాఖ సేవలను రైతులకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం క్లస్టర్లను ఏర్పాటు చేసింది. ప్రతీ 5 వేల ఎకరాలకు ఒక ఏఈవోను నియమించి వారి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రైతు వేదికలను నిర్మించింది. అయితే ఒక్కో రైతువేదిక నిర్వహణ ఖర్చు కింద రూ.3 వేలు ఇచ్చింది. ఇవి సరిపోకపోవడంతో వ్యవసాయశాఖ ప్రతిపాదనల మేరకు రైతువేదికల నిర్వహణకు రూ.9 వేల చొప్పున అందజేస్తామని ప్రకటించింది. 2022 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 5 నెలలకు గాను ఒక్కో రైతు వేదికకు నిధులను

మిగతా 8వ పేజీలో...

అపరిశుభ్రంగా వేదికలు...

రైతు వేదికల్లో అపరిశుభ్రత తాండవిస్తుంది. తక్కువ వేతనానికి రైతు వేదికలను ఊడ్చడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో కొన్నిచోట్ల ఏఈవోలు చీపురు చేతపట్టి శుభ్రం చేసుకుంటున్నారు. ఆఫీస్ సబార్డినేటర్లు కూడా నియమించకపోవడంతో రైతువేదికల తాళం తీసింది మొదలుకొని డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్లే వరకు అన్నీ తామే వ్యవహరించాల్సి వస్తుందని ఏఈవోలు వాపోతున్నారు. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సమయానికి రైతు వేదికలను సిద్ధం చేయాలి. కానీ అటెండర్ కూడా లేకపోవడంతో అన్ని పనులు తామే చేయాల్సి వస్తుందంటున్నారు. పైగా ప్రతీనెల తమ వేతనం నుంచే నిర్వహణ ఖర్చులు భరించాల్సి వస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు.



ప్రతిపాదనలు పంపించాం

రైతు వేదికల నిర్వహణకు అవసరమైన డబ్బులు అందించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ఒక్కో రైతువేదికకు నెలకు రూ.5వేలు నిర్వహణ ఖర్చు అవుతుంది.

ఉషా, జిల్లా వ్యవసాయాధికారి

పేదల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట



కందుకూరు, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట వేస్తోందని, మోదీ నేతృత్వంలో గ్రామాలాభివృద్ధికి నిధులు కేటాయిస్తోందని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. శనివారం పార్టీ మండల అధ్యక్షుడు నిర్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడవెల్లిలో ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జిట్టు రాజేందర్ రెడ్డి, గౌర ప్రభాకర్, బక్క మల్లేష్, అచ్చన పాండు, సురేష్, కృష్ణకుమార్, చిలుకల రఘునందన్, గౌర వెంకటేష్, మల్లేష్, సురేష్, మోతీలాల్, అనిల్, తాళ్ల నరేందర్, దేవయ్య, చంటి పాల్గొన్నారు.

అక్షరకు డాక్టరేట్



చేవెళ్ల, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): వ్యవసాయశాస్త్రంలో అమెరికాలోని ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి అక్షర పీహెచ్‌డీ డాక్టరేట్ పొందారు. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధి జాలగూడకు చెందిన అత్తెల్లి రవీందర్ రెడ్డి-అనిత దంపతుల కూతురు అక్షర పదో తరగతి వరకు చేవెళ్లలోని సత్యసాయి పాఠశాలలో చదువుకున్నారు. హైదరాబాద్‌లో ఇంటర్ చేసి రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ అనుబంధ పాలెం కాలేజీలో బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తిచేసి మాస్టర్స్ కోర్సుకు అమెరికాలోని లూథియానా వర్సిటీలో చేరారు. అక్కడ ఎంఎస్ చేసి ఫ్లోరిడా యూనివర్సిటీలో చేరి నాలుగేళ్లు చదివి పీహెచ్‌డీలో డాక్టరేట్ సాధించారు.

పండుగ పూట.. బస్సులు కిటకిట

- రాఖీ నేపథ్యంలో పెరిగిన మహిళా ప్రయాణికుల రద్దీ
- కిక్కిరిసిన బస్టాండ్ ప్రాంగణాలు
- బస్సుల్లో కాలుపెట్టలేని పరిస్థితి
- స్పెషల్ బస్సుల పేరుతో అదనపు చార్జీల బాదుడు



షాద్‌నగర్ బస్టాండ్‌లో బస్సు ఎక్కేందుకు పోటీపడుతున్న మహిళలు

షాద్‌నగర్ అర్బన్ / ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రాఖీ పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సులు కిటకిటలాడాయి. సోదరులకు రాఖీలు కట్టడానికి సోదరుల ఇంటికి వెళ్లడానికి మహిళలు పెద్దఎత్తున తరలిరావడంతో బస్టాండ్ ప్రాంగణాలు కిక్కిరిశాయి. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఎన్ని బస్సులు వచ్చినా సరిపోలేదు. ఒక్కో బస్సులో 60 మంది ప్రయాణించాల్సి ఉండగా, 120 మందికి పైగా ఎక్కారు. దీంతో బస్సుల్లో కనీసం నిలబడటానికి చోటు లేక తీవ్ర ఇబ్బంది పడ్డారు. షాద్‌నగర్ బస్టాండ్‌లో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా కనిపించింది. బస్సుల రాక కోసం చాలామంది వేచి ఉన్నారు. బస్సు రాగానే ఎక్కడానికి

మిగతా 8వ పేజీలో...

రాఖీ నేపథ్యంలో రద్దీ పెరిగింది : డీఎం ఉష

రాఖీ పండుగ నేపథ్యంలో మహిళా ప్రయాణికులు పెరిగారు. అదనపు బస్సులను నడిపించినా రద్దీ తగ్గని పరిస్థితి నెలకొంది. హైదరాబాద్, మహబూబ్‌నగర్ లాంటి ప్రాంతాలకు అదనంగా ఎక్స్‌ప్రెస్ బస్సులను నడిపాం. ఆర్టీసీ సంస్థ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు ఎక్స్‌ప్రెస్ స్పెషల్ బస్సుల్లో టికెట్‌పై 50శాతం అదనపు చార్జి వసూలు చేస్తున్నాం.

సుపరిపాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



7

బెల్ట్ షాపులను ఎత్తేయాలి

గ్రామంలో మద్యం అమ్మితే రూ.10లక్షల జరిమానా

ఉత్తరాసిపల్లి వాసుల తీర్మానం

7

ఆదివాసీల హక్కులను

కాలరాస్తున్న ప్రభుత్వాలు

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



మంతన్‌గౌరెల్లిలో గిరిజనుల సమస్యలు తెలుసుకుంటున్న జాన్‌వెస్లీ

యాచారం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గిరిజనుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, వారు దినదిన గండంగా కాలం గడుపుతున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీల దుస్థితి దయనీయంగా ఉందని, ఆకలిచావులతో పాటు కోట్లాది మంది పేదరికంలో మగ్గుతున్నా పాలకులకు పట్టింపులేకుండా పోయిందన్నారు. శనివారం యాచారం మండలం మంతన్‌గౌరెల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఆదివాసీల కోసం కల్పించిన చట్టాలు, రిజర్వేషన్లు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుండటంతో గిరిజనులకు రిజర్వేషన్లు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ ఆదివాసీలు అడవుల్లో లభించే ఉత్పత్తులను పట్టణాలకు తరలిస్తూ ఉపాధి పొందుతున్నా వారిపై ప్రభుత్వ అధికారుల వేధింపులు ఆగడం లేదన్నారు. వారి సంక్షేమానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని పాలకులు గొప్పలు చెప్పడమే కానీ.. ఆచరణకు నోచుకోవడం లేదన్నారు. గిరిజనులు శ్రమదోపిడీకి గురవుతున్నారన్నారు. నేటికీ ఆదివాసీలు కూడు గూడు లేక అల్లాడిపోతున్నారన్నారు. వారికి ఇందిరమ్మ ఇళ్లు కూడా దక్కడం లేదని ఆవేదన చెందారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలనే చిత్తశుద్ధి రేవంత్ సర్కార్‌కు లేదని మండిపడ్డారు. నగరానికి దగ్గరలో ఉన్న మంతన్‌గౌరెల్లిలో గిరిజనులకు పక్కా ఇళ్లు లేవంటే అడవుల్లో ఉండే ఆదివాసీలకు పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అనంతరం ఓ గిరిజన మహిళ జాన్‌వెస్లీకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. "మీరు రాఖీ కట్టారు.. మీ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వంతో పోరాటం చేస్తాను" అని హామీ ఇచ్చారు. ఆయన వెంట సీపీఎం రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ డీజీ నర్సింహారావు, జిల్లా కార్యదర్శి పి.యాదయ్య, మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, మండల కమిటీ సభ్యులు చందూనాయక్, థావ్‌నాయక్, మండల నాయకులు కుమార్, జంగయ్య, గోపాల్, భాస్కర్, రవి ఉన్నారు.

జోరుగా హుషారుగా.. వానాకాలం వరినాట్లు





"ఇయ్యాల మునుము పట్టడంలో వెనకబడినవేందే రంగక్క... పాణం సుస్తీగా ఉందా యేంది... పోదాం రావే సోమక్క తినే యాలయ్యింది.. తిన్నంక మిగిలిన నాటు వేద్దాం అంటూ రామక్క పిలుపు.. ఆగరాదు నెత్తిమీదికి సూర్యుడన్న రాకపాయే.. జరాగితిందాం అని చంద్రక్క సమాధానం.. ఒక పాటన్న పాడరాదే మునుమంత అయితదని మంగమ్మ కూత... అయినకాడికాయే మిగిలింది రేపాయే అని లక్ష్మక్క..." పొలంలో నాట్లు వేస్తూ మహిళా కూలీల ముచ్చట్లు ఇవి. ఇటీవల కురిసిన వర్షాలకు చౌదరిగూడ మండలంలో పొలం పనులు జోరుగా సాగుతున్నాయి. బోరు, బావుల కింద ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. ఒకవైపు ట్రాక్టర్‌లతో కరిగేడ్లు చేస్తుండగా.. మరోవైపు మహిళా కూలీలు హుషారుగా నాట్లు వేయడంలో బిజీబిజీగా ఉన్నారు.

- చౌదరిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి)

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
శ్రీసాయిరాం 70ఎంఎం ఎ/సి - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	స్కైమాల్ - సనత్‌నగర్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	టివోలి - సికింద్రాబాద్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ART సినిమాస్ - ఎల్.బి.నగర్
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
Cinépolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	UK సినీప్లెక్స్ - నాచారం
Cinépolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
Cinépolis టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	

వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ	రాఘవేంద్ర 70 ఎ/సి - బిబినగర్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	వైజయంతి 70 ఎ/సి - నాచారం
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	BR హైటెక్ - మాదాపూర్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	విజేత 70 ఎ/సి - బోరబండ
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
రంగ 70ఎంఎం - జీడిమెట్ల	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం	శ్రీకృష్ణ 70 ఎ/సి - అలియాబాద్
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	వెంకటసాయి 70 ఎంఎం - కీసర
ఆరాధన 70 ఎ/సి - తార్నాక	ముకుంద్ 70 - మేడ్చల్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 ఎ/సి - ఆర్.సి.పురం
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
శ్రీసాయిరాం 70ఎంఎం ఎ/సి - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	స్కైమాల్ - సనత్‌నగర్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	టివోలి - సికింద్రాబాద్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ART సినిమాస్ - ఎల్.బి.నగర్
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
Cinépolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	UK సినీప్లెక్స్ - నాచారం
Cinépolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
Cinépolis టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్	శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	ముకుంద్ 70 - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల

హిందీ వెర్షన్



సాయిరాజా 70 - ముషీరాబాద్

SVC యాదగిరి 70 ఎంఎం - సంతోష్‌నగర్

ముక్తా రామకృష్ణ 35 - అబిడ్స్ | మెట్రో 70 - బహదూర్‌పుర

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	సినీటౌన్ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR గలేరియా - పంజాగుట్ట	టి.ఎస్.ఆర్ - కొంపల్లి	స్కైమాల్ - సనత్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ART సినిమాస్ - ఎల్.బి.నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	షా షహెన్‌షా - చింతల్
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	UK సినీప్లెక్స్ - నాచారం
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో
NOX ఎం.పి మాల్ - కాచిగూడ		
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ		



సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15,6.15,9.15


విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,10.30 | టివోలి - సికింద్రాబాద్ 1.40,10.40 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,6.30



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా

నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30,11.15,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 7.30 am	సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00 am
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00 am	భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45 am

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30	తారకరామ 70 - కాచిగూడ 7.45am	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 8.00,11.00,2.00,6.00,9.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 7.45,11.30,2.45,6.30,9.45	అర్జున్ 70 - కూకట్‌పల్లి 8.00am	శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15
	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15	

సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 7.30 am	వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 7.45am	మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 8.00 am
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 7.45 am	తాళ్ళూరి 70 ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 8.00 am
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 7.45 am	BR హైటెక్ - మాదాపూర్ 7.45 am	ఈశ్వర్ 70 - అత్తాపూర్ 8.00 am
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 8.00 am	విజేత 70 ఎ/సి - బోరబండ 8.00 am	సంగీత 70 - ఆర్.సి.పురం 8.00 am
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 7.45 am	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 8.00 am	యాదగిరి 70 - సంతోష్‌నగర్ 8.00 am
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 7.30 am	ముకుంద్ 70 - మేడ్చల్ 7.45 am	నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.30
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 7.45 am	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00 am	ఆరాధన 70 ఎ/సి - తార్నాక 8.00 am
వైజయంతి 70 ఎ/సి - నాచారం 8.00 am	విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 8.00 am	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 8.00 am
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 7.45 am	ఇంద్రనాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 7.30 am	
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 8.00 am		

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



జ్యోతి 70 ఎంఎం - ఆర్.సి.పురం 11.00am

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00am	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15am	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఎస్.ఎమ్.ఆర్ - మియాపూర్ 5.15pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 5.20pm	సినిమాస్ - బాలానగర్ 1.50pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35pm	సినిమాస్ - చందానగర్ 5.00pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

శ్రీనివాస - కరీంనగర్ | ఉషా ప్రసాద్ - నిజామాబాద్ | రుక్మిణి 70 - సంగారెడ్డి

SRI LAKSHMI PICTURES 9885291789

విజయవంతమైన 3వ వారం



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

GEETHA FILM DISTRIBUTERS


నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం

షాద్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మునిసిపాలిటీ పరిధి భాగ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన 100కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలున్నా సత్వరమే పరిష్కరిస్తాన న్నారు. ఈ కాలనీలో విద్యుత్తు లోటల్టేజీ సమస్య ఉందన్న విషయాన్ని తెలుసుకొని అదనంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చామన్నారు. కార్యక్ర మంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, ఇబ్రహీం, ఖదీర్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

కీసర రూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు భరోసానిస్తా యని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఎంపీ నివా సంలో శనివారం నాగారం మున్సిపాలి టీకి చెందిన కావడి కుమార్, నర్సింహులు, విజయలక్ష్మిలకు సీఎం సహాయనిధిలో భాగంగా ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీచైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సి లర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.


లబ్ధిదారుకు చెక్కుఅందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

అక్కాచెల్లెళ్ల ఆశీర్వచనాలే శ్రీరామరక్ష


రాఖీ కట్టిన అక్కాచెల్లెళ్లతో మంత్రి మల్లారెడ్డి, సోదరులు

మేడ్చల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): అక్కాచెల్లెళ్ల ఆశీర్వచ నాలే శ్రీరామరక్ష అని ఏస్థాయిలో ఉన్నా అక్కాచెల్లెళ్ల ప్రేమ వెలకట్టలే నిదని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. రాఖీ పండుగను పురస్క రించుకుని శనివారం ఆయన నివాసంలో తన అక్కాచెల్లెళ్లతో రాఖీ కట్టించుకున్న అనంతరం మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ప్రేమకు ప్రతీక రాఖీ పండుగన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గంలోని పలువురు మహిళలు శనివారం ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీలు కట్టారు. బీఆర్‌ఎస్ నాయకులు మెరుగు మోహన్‌రె డ్డి తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి సేవలో ప్రముఖులు


సీబీఐ డీఐజీ శివసుబ్రమణ్యంను ఆశీర్వదిస్తున్న అర్చకులు

కీసర, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామిని సీబీఐ డీఐజీ శివసుబ్రమణ్యం కుటుంబసమేతంగా శనివారం దర్శించు కున్నారు. శ్రావణమాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ మహా మండపంలో అర్చకులు ఆయనకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అంద జేసి ఆశీర్వచనాలు అందజేశారు. అదేవిధంగా పేట్‌బషీర్‌బాగ్ డీసీపీ కోటిరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు.

రైతుల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

ఆమనగల్లు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ అన్నారు. ఆమనగల్లు మార్కెట్ యార్డ్‌లో శనివారం విలేక రులతో మాట్లాడారు. కొత్తగా పాస్పుక్కులు పొందిన రైతులు ఈ నెల 13న ఆయా ఏఈవోల వద్ద బీమా కోసం నమోదు చేయించుకోవాల న్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, పార్టీ మండ ల/పట్టణ అధ్యక్షులు జగన్, మానయ్య, నాయకులు శ్రీశైలం, గుర్రం కేశ వులు కృష్ణనాయక్, ఖాదర్ ఖాద్రి, మల్లేశ్ పాల్గొన్నారు.

మండలం ఏర్పాటుకు మహిళల దీక్ష

తలకొండపల్లి, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): కొత్త మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో ప్రజలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నెల లుగా కొనసాగుతున్నాయి. మండలంలోని గట్టిప్పలపల్లిని సమీప గ్రామాలతో కలిపి మండలం చేయాలని కోరుతున్నారు. శనివారం నిర సన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజకీయ పార్టీల, సంఘాల నాయ కులు, మహిళలు నిరసన ర్యాలీ చేపట్టారు. కొత్త మండలం ఏర్పాటుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి చొరవ తీసుకొని ప్రజల డిమాండ్‌ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జేఏసీ నాయకులు, మహిళలు కోరారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్ గౌడ్, శరత్ చంద్ర, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆదివాసీల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


కొమురం భీం విగ్రహానికి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్ రెడ్డి, మండ్లీ రాములు

ఆమనగల్లు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఆదివాసీల ఆర్థికాభివృద్ధి, ఆత్మ గౌరవ పెంపు, హక్కుల పరిరక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ జెడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీని వాస్‌రెడ్డి, చెంచు సంఘం రాష్ట్ర నాయకుడు మండ్లీ రాములు అన్నారు. ఆమనగల్లులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం రాములు ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. కొమురం భీం విగ్రహానికి నివాళులర్పించారు. చెంచుల భూములకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఇందిర గిరి జల వికాసం పథకాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, మల్లయ్య, పి.శ్రీకాంత్, ఖాదర్, అంజినా యక్, అలీం, మైసయ్య, రాజేశ్, షాబుద్దీన్, ప్రవీణ్, కొండల్‌రెడ్డి, కరీం, విజేందర్, పి.రాజు, మైసయ్య, సందీప్ పాల్గొన్నారు.


విద్యార్థులకు పట్టాను అంద జేస్తున్న వైస్‌చైర్మన్ జీఎస్ కోహ్లీ తదితరులు

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీం పట్నం సమీపంలోని గురునానక్ విద్యా సంస్థల్లో శని వారం 21వ గ్రాడ్యుయేషన్, ప్లేస్‌మెంట్స్ డే-2025ను నిర్వహించారు. జీఎన్‌ఐటీసీ, జీఎన్‌ఐటీ నుంచి 1,970మంది పట్టభద్రులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పట్టాలను అందజేశారు. బ్యాచిలర్/మాస్టర్స్ డిగ్రీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన 54మందికి గోల్డ్, సిల్వర్ మెడల్స్ బహూకరించారు. మల్టీ నేష్నల్ కంపె నీల్లో ఆన్‌అండ్‌ఆఫ్ క్యాంపస్ సెలక్షన్స్ ద్వారా ఉద్యో గాలు పొందిన 1,679 మందికి యాజమాన్యం నియా మక పత్రాలు అందజేసింది. కార్యక్రమంలో గురునానక్ విద్యా సంస్థల వైస్‌చైర్మన్, వర్సిటీ చాన్స్‌లర్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, వైస్ చాన్స్‌లర్ హెచ్.ఎస్.సైనీ, డైరెక్టర్లు ఎస్.శ్రీనాథరెడ్డి, సంజీవ్‌శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ కె.వెంక ట్రావు, రిషీసయాల్, హరూన్ రషీద్, ఆర్‌అండ్‌డీ డైరె క్టర్ ఎస్.వీ.రంగనాయకులు పాల్గొన్నారు.

అయినాపూర్‌లో వ్యవసాయ బోర్ల నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్న మహిళలు



తాగునీటి కష్టాలు

దోమ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అయినాపూర్ గ్రామంలో కొద్ది రోజులుగా తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం పంచా యతీ కార్యదర్శికి తెలిపినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. మిషన్‌భగీ రథ నీరు సక్రమంగా రావడం లేదని, బీసీ కాలనీకి తాగునీటిని సరఫరా చేసే బోరు మోటార్ సైతం పాడైపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో పొలాలకు వెళ్లి తాగునీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

విలువైన భూములపై కన్ను

● తాండూరులో ఎయిడెడ్ పాఠశాలల స్థలాల కబ్జాకు యత్నం ● కోర్టుల్లో కేసులు ఉండగానే ఆక్రమణలు

తాండూరు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): తాండూరులో రియల్టర్ల కన్ను కళాశాలలు, పాఠశాలల స్థలాలపై పడింది. మిషనరీలు, ఎయిడెడ్, పాఠశాలల ఖాళీ స్థలాలు, మైదానాలు, మార్కెట్ల భుములు తమవని పత్రాలు సృష్టించి కబ్జాకు యత్నిస్తున్నారు. తాజాగా తాండూరులో క్రిస్టియన్ మిషనరీకి చెందిన రూ.కోట్ల విలు వైన స్థలంపై కొందరు కన్నేశారు. సర్వే నంబర్లు 61, 62లలో 33ఎక రాల్లో విలియమూన్ స్కూల్ ఆవరణ ఉంది. ఇదే హైస్కూల్‌లో ప్రస్తుత అసెంబ్లీ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ సైతం చదువుకు న్నారు. ఈ హైస్కూల్‌కు చెందిన 36గుంటల భూమి కబ్జాకు కడీలు పాతుతుండగా క్రిస్టియన్ సంస్థలు అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాయి. ఇదే విషయమై ఇటీవల తాండూరుకు వచ్చిన ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు సైతం ఫిర్యాదు చేశారు.


తాండూరులో విలియమూన్ హైస్కూల్ స్థలం కబ్జా కాకుండా అడ్డుకుంటున్న క్రిష్టియన్ సంఘాలు(ఫైల్)

విద్యా సంస్థల ఆస్తులపై కన్ను.. కోర్టు కేసులు

తాండూరులోని విజయ విద్యాలయ ఎయిడెడ్ పాఠశాల పరిధి ప్రభుత్వ భూమిని స్కూల్ యాజమాన్య కమిటీ పేరిట కబ్జాచేసి దుకాణాలు నిర్మిస్తున్నారు. సర్వే నంబర్ 111 భూమిలో నిర్మాణ పను లపై ఫిర్యాదులొచ్చాయి. కబ్జాపై వికారాబాద్ కోర్టులో పిటిషన్ వేశారు. యాజమాన్య కమిటీ సైతం స్కూల్ స్థలం కబ్జాకు యత్నిస్తు న్నారని ఫిర్యాదు చేశారు. ఈ అంశాన్ని రెవెన్యూ అధికారులు తేల్చ డంలేదు. అలాగే తాండూరులో సెయింట్ మార్క్స్ హైస్కూల్‌కు చెందిన 26గుంటల భూమి హైకోర్టు విచారణలో ఉంది. ఈ భూమి తమదని ఓ వ్యక్తి కోర్టు కేసు వేశాడు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ.. మొదట కింది కోర్టుల్లో తేల్చుకోవాలని సూచించింది. ఈ స్థలం విష యంలో పలుమార్లు గొడవపడ్డారు. యాజమాన్య కమిటీ పోలీసు లకు ఫిర్యాదు చేసింది. ఈ స్థలానికి సంబంధించి రికార్డులున్నాయని, స్కూల్ యాజమాన్యమే కబ్జా చేసిందని కొందరు ఫిర్యాదు చేశారు. తాండూరులో చందాలు పోగుచేసి నిర్మించిన కన్య పాఠశాల భవ నంపై సైతం కబ్జాకోరులు కన్నేశారు. ఈ స్కూల్ మూతపడడంతో ఆ స్కూల్‌లో సేవా కార్యక్రమాల నిర్వహణ పేరిట స్వాధీనానికి చేస్తున్న ప్రయత్నాలను స్థానికులు తిప్పికొట్టారు. స్కూలును పునః ప్రారంభించేందుకు యజమాన్యం చర్యలు చేపడుతోంది. తాండూరులోని శిశుమందిర్ పాఠశాలపైనా కొందరి కన్ను పడింది. ఎండోమెంట్ పరి


విజయ విద్యాలయ స్థలంలో దుకాణాలు

ధిలో గల ఈ స్థలాన్ని లీజుకు తీసుకొని తిష్టేయాలని కొందరు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ స్థలాన్ని తమకు కేటా యించాని వీరశైవ సమాజం దేవాదాయ శాఖను కోరుతోంది. స్థల పరిరక్షణకు అక్కడ వేదపాఠశాలను ఏర్పాటు చేస్తామని సమాజ ప్రతినిధులు అధికారులను కోరుతున్నారు. కాగా 'తాండూరు పీపుల్స్ డిగ్రీ కాలేజీకి చెందిన 27ఎకరాల స్థలం అన్యాక్రాంతం కాకుండా ప్రజల్లారా మేల్కోండి.' అని విద్యా వికాస్ సమితి పేరిట కరపత్రాలు పంచారు. రూ.20కోట్ల విలువైన ఆస్తిని రక్షించుకుందామని ప్రజలను కోరుతున్నారు. ఈ భూమి తమదంటూ ప్రైవేట్ వ్యక్తులు, ట్రస్టుదని మరికొందరు కోర్టును ఆశ్రయించారు. ఇదిలా ఉంటే ఈ స్థలంలో ఇప్పటికే క్రయవిక్రయాలు చేపట్టడం గమనార్హం!

మాఫియాకు సహకరిస్తున్న అధికారులు



ఇక్కడ భూ మాఫియా తయారైంది. జాగ లపై కోర్టు కేసులు ఉండగానే కబ్జా చేస్తు న్నారు. అక్రమార్కులకు అధికారులు కూడా సహకరిస్తున్నారు. కోర్టులో కేసు తేలేదాకా వేచి చూడాలి. తాండూరులో ప్రస్తుతం ప్రభుత్వ ఆస్తులు, ఎయిడెడ్ స్కూళ్ల స్థలాలపై కన్నేశారు. అవి ప్రైవేట్ భూములే అయితే దశాబ్దాల పాటు స్కూళ్లు ఎలా నడిశాయి?

-విజయలక్ష్మీపండిత్, సీపీఐ జిల్లా కార్యదర్శి, తాండూరు

కోర్టు ఉత్తర్వుల మేరకు నడుచుకుంటాం



విలియమూన్ హైస్కూల్ మైదాన స్థలం సర్వేకు దరఖాస్తు చేస్తే సర్వే చేసి హద్దులు నిర్ధారిస్తాం. విజయ విద్యాలయ స్థల సమ స్యపై తదుపరి ఆదేశాలొచ్చే వరకు జోక్యం చేసుకోవద్దని కోర్టు ఆర్డరిచ్చింది. సెయింట్ మార్క్స్ పీపుల్స్ డిగ్రీ కాలేజీ స్థలాల సమస్య కూడా కోర్టు పరిధిలోనే ఉంది. కోర్టు ఉత్తర్వుల మేరకు మేం నడుచుకుంటాం.

- తారాసింగ్, తహసీల్దార్, తాండూరు


గాయత్రీ ధారణలో పద్మశాలీలు

ఘనంగా గాయత్రీధారణ యజ్ఞం

ఆమనగల్లు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లులోని భక్తమా ర్కండేయఆలయంలో శనివారం 39వ నూలు పూర్ణిమ గాయత్రీ ధారణ యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమనగల్లు పట్టణ, వివిధ గ్రామాల పద్మశాలీలు, మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ, సంఘం అధ్యక్షుడు ఎంగలి బాల కృష్ణ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం వరకు భక్తమార్కండేయ స్వామి ఊరేగింపు, భజన కార్యక్రమాలు, ధ్వజారోహణ కార్యక్ర మాలు కొనసాగాయి. అంతకు ముందు మహిళలు మంగళ హార తులతో ఆలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో సంఘం ఉపా ధ్యక్షులు శ్రీనివాసులు, జి.శ్రీనివాస్, కార్యదర్శి శివలింగం, కోశాధి కారి సత్యరాములు, మామిడిశెట్టి రవి, చెరకు రవి, అప్పం అలి వేలు, మన్న గిరి, యాదగిరి, సురేశ్, తిరపతయ్య, ప్రవీణ్, మహేశ్, శ్రీధర్, శివ, పుల్లయ్య, యాదయ్య, తిరుమలేశ్, యాదమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

మార్కండేయ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా మహేశ్

ఆమనగల్లు మార్కండేయ పద్మ శాలి యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన గుద్దేటి మహేశ్ నియమి తులయ్యారు. మార్కండేయ ఆలయంలో నిర్వహించిన సమావే శంలో మహేశ్‌ను ఎన్నుకున్నారు. సంఘం నాయకులు బాలకృష్ణ, శివలింగం, సత్యరాములు, రవిలు మహేశ్‌కు ఎన్నిక పత్రాన్నిచ్చి సత్కరించారు. సంఘం అభివృద్ధికి పాటుపడతానని మహేశ్ తెలి పారు.

మండపంలో పెళ్లికొడుకుకు రాఖీ కట్టిన అక్క

మొయినాబాద్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): పెళ్లి మండపంలో పెళ్లి కుమారు డికి అక్క రాఖీ కట్టారు. వివరాలిలా ఉన్నాయి. కేశం పేట్ మండలం పాపిరెడ్డి గూడకు చెందిన అన్వేశ్‌రెడ్డి వివాహం రాజేంద్రనగర్ మండలం సన్‌సిటీ ప్రాంతా నికి చెందిన నిశితతో శని వారం మొయినాబాద్ స్టార్ గార్డెన్‌లో జరిగింది. ఇదే రోజు రాఖీపౌర్ణమి కావ డంతో అన్వేశ్‌రెడ్డి అక్క మౌనిక పెళ్లి మండపంలోనే తమ్ముడికి రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలిపారు. తమ్ముడికి అక్క రాఖీ కట్టిన ఈ అపురూప దృశ్యం సోదరసోదరీమణుల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచిందని పెళ్లికొచ్చిన వారు అన్నారు.


అన్వేష్‌రెడ్డికి రాఖీ కడుతున్న అక్క మౌనిక

రేపు అమరుల సంస్మరణ సభలు

చేవెళ్ల, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఈ నెల 11న మాల అమర వీరుల సంస్మ రణ సభలను నిర్వహించుకుందామని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మహేశ్ తెలిపారు. శనివారం చేవెళ్లలో ఆయన మాట్లాడుతూ.. 1997 ఆగస్టు 11న హైదరాబాద్‌లో మాలలపై జరి పిన దాడిలో కొందరు మాల సోద రులు ప్రాణాలు కోల్పోయారని, ఎంతో మంది గాయపడ్డారని తెలిపారు. అసువు లుబాసిన పీవీ రావు, అనేక మంది అమరుల త్యాగాలను స్మరిం చుకుంటూ సోమవారం సమావేశాలు, నివాళి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మాలలకు రిజర్వేషన్లను దూరం చేయాలని చూస్తున్న ప్రభుత్వాలపై పోరాటం చేయాలని పిలు పునిచ్చారు.


మహేశ్

కాంగ్రెస్‌ది ప్రజా సంక్షేమ పాలన

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి/పూడూరు/కులకచర్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్‌ది ప్రజాసంక్షేమ పాలన అని పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్య క్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగి ఆర్టీసీ బస్టాండ్‌లో కొత్తగా వచ్చి ఐదు బస్సులను శనివారం హైదరాబాద్, మహబూబ్‌నగర్ రూట్లలో ప్రారంభించారు. పరిగి డిపోకు ఇప్పటికే 18కొత్త బస్సులు తీసుకొచ్చామని, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన డిపోగా మారుస్తా మని తెలిపారు. పరిగిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తెలి పారు. కార్యక్రమంలో డీఎం సుఖేందర్‌రెడ్డి, నాయకులు ఎం.లాల్‌కృ ష్ణప్రసాద్, పరుశరాంరెడ్డి, కె.హన్మంత్‌ముదిరాజ్, ఇ.కృష్ణ, బీఎస్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే పరిగి లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 205 మందికి రూ.76లక్షల విలువ చేసే


పరిగి బస్టాండ్‌లో కొత్త బస్సులను ప్రారంభిస్తున్న రామ్మోహన్‌రెడ్డి

చెక్కులను అందజేశారు. ఇదిలా ఉంటే జర్నలిస్టుల సమస్యలు పరి ష్కరించాలని రామ్మోహన్‌రెడ్డికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) కులక చర్ల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. పరిగిలో ఎమ్మెల్యేను కలిసిన వారు సమస్యలను వివరించారు. డీసీసీ ఉపా ధ్యక్షుడు భీమ్‌రెడ్డి, బీఎస్.ఆంజనేయులు, శివకుమార్‌గౌడ్, పాండు, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.


నియామకపత్రాన్ని అందజేస్తున్న బర్క కృష్ణ

రాజ్యాధికారానికి బీసీలు ఏకం కావాలి

షాబాద్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రాజ్యాధికారం దిశగా బీసీలు ఏకంకావాలి బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. ముద్దెంగూడలో శనివారం బీసీ సేన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శివకుమార్, ప్రధానకార్యదర్శి మల్లేష్‌లను ఎన్నుకున్నారు. కృష్ణ మాట్లా డుతూ... బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తాచాటాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, దయాకర్ చారి, అజయ్‌కుమార్, సుదర్శన్, నర్సింహులు, వెంకటేష్‌గౌడ్, లింగం, శ్రీనివా స్‌గౌడ్, విఠల్, మల్లేష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను ఎత్తేయాలి

● గ్రామంలో మద్యం అమ్మితే రూ.10లక్షల జరిమానా
● ఉత్తరాసిపల్లి వాసుల తీర్మానం


తీర్మానం చేసిన గ్రామస్తులు

కొందుర్గు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): గ్రామంలో మద్యం బెల్ట్ షాపులను మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గ్రామ స్తులు తీర్మానించారు. ఎవరైనా మద్యం అమ్మితే రూ.10లక్షల జరిమానా విధి స్తామని షాపుల వారిని హెచ్చరించారు. అలాగే మద్యం అమ్ముతున్నారనే వివ రాలు తెలిపితే రూ.10వేల నజరానా ఇస్తామని ప్రకటించారు. కొందుర్గు మండలం ఉత్తరాసిపల్లిలో ఉదయం మొదలు, రాత్రి వరకు యువత, కొందరు రైతులు మద్యం తాగుతూ బానిసవుతున్నారని వాపోయారు. కష్టపడి సంపా దించిన డబ్బంతా మద్యానికే వెచ్చిస్తుండడంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మద్యం అమ్ముతున్నారని ఎక్సైజ్ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇక లాభం లేదని తామే బెల్ట్‌షాపుల నియంత్రణకు పూనుకున్నామని తెలిపారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం


ఆమనగల్లులో కేక్‌కట్ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, వస్పుల శ్రీకాంత్

ఆమనగల్లు/తలకొండపల్లి/కడ్తాల్/చేవెళ్ల, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): యువ జన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ వేడుకలను శనివారం ఆమనగల్లులో నిర్వహిం చారు. రాజీవ్‌చౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, మాజీ జెడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీని వాస్‌రెడ్డిలు యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్‌చేశారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మండ్లీ రాములు, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, క్యామ రాజేశ్, షాబుద్దీన్, కొండల్‌రెడ్డి, కరీం, జగదీశ్, మహేందర్, శివ, హరి తదితరులు పాల్గొన్నారు. తలకొండపల్లిలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివకుమార్‌గౌడ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు అజీం, రవీందర్, డిగ్రీ కృష్ణ, ఆరిఫ్, శ్రీశైలం, రమేశ్, నరేశ్, భరత్‌రెడ్డి, రాజేందర్, రేణు రెడ్డి, డేవిడ్, శంకర్, ప్రకాశ్‌గౌడ్, నరేందర్, వెంకటేశ్, సురేశ్, సాయి పాల్గొ న్నారు. కడ్తాలలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోసు రవి జెండావిష్క రించి కేక్‌కట్ చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్ హాజరయ్యారు. దళపతిగౌడ్, భరత్‌కుమార్, వినోద్‌కుమార్, మల్లేశ్, కృష్ణ, రాజేందర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, రమేశ్, నరేశ్, విఠల్, మహేశ్, శ్రీను, మహేందర్, దర్శన్, పవన్, హరి పాల్గొన్నారు. అలాగే జాతీయ యువజన కాంగ్రెస్ దినో త్సవాన్ని శనివారం చేవెళ్లలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్‌రెడ్డి, అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు మహిపాల్‌ల ఆధ్వర్యంలో నిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు కాలె శ్రీకాంత్, మాలతికృష్ణారెడ్డి, నాయకులు పాండుయాదవ్, జె.లక్ష్మారెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రభాకర్, లావణ్యశంకర్, మహేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమా దరఖాస్తులకు 13వరకు గడువు

పెద్దేముల్/పూడూరు/కీసర, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 13 వతేదీ వరకు గడువు ఉందని మండల వ్యవసాయాధికారి పవ న్‌ప్రీతమ్ శనివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. మండలంలో 2025 జూన్ 5వ తేదీ నాటికి పట్టాపాసుబుక్ పొంది 18 నుంచి 59 సంవత్సరాల వయసు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాల న్నారు. ఇదివరకే రైతుబీమా దర కార్డు, నామిని మార్పులు చేసుకో దలచిన వారు సంబంధిత ఏఈ వోకు దరఖాస్తు అందజేయాలని తెలిపారు. నూతన పాసు పుస్త కాలు వచ్చిన రైతులు రైతుబీమా దరఖాస్తులను వ్యవసాయ విస్తీర్ణ అధికారికి ఇవ్వాలని కీసర మండల వ్యవసాయ అధికారి మాధవీలత సూచించారు.


షాద్‌నగర్: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు రాఖీ కడుతున్న సోదరి విజయ


ఆమనగల్లు: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి రాఖీ కడుతున్న మేనకోడలు సరళ


శంషాబాద్ రూరల్: ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న మాజీ జెడ్పీటీసీ నీరటి తన్వీరాజు


కడ్తాల: డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌కు రాఖీ కడుతున్న ఆయన సోదరీమణులు


ఆమనగల్లు: సోదరుడుకి రాఖీ కడుతున్న ఏఎంసీ చైర్ పర్సన్ యాట గీతనర్సింహ

ప్రేమానురాగాల మధ్య రక్షాబంధన్ వేడుకలు

అన్నాచెల్లెల్లు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయానుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలను శనివారం జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. మహిళలు తమ అన్నాతమ్ముళ్లకు రాఖీలు కట్టి మమతానురాగాన్ని పంచారు. సోదరులు తమ అక్కాచెల్లెల్లకు కొత్త దుస్తులు పెట్టి తోచిన కానుకలు అందజేశారు. ఆడపడచుల కష్టసుఖాల్లో తోడుంటామని అక్కాచెల్లెల్లకు ప్రతిజ్ఞ చేశారు.


షాద్‌నగర్ అర్బన్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్యకు రాఖీ కడుతున్న సోదరి లక్ష్మి


కొత్తూర్: మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ దంపతులకు రాఖీ కడుతున్న దేవేందర్ సోదరి


చౌదరిగూడ: తుమ్మలపల్లిలో సోదరులకు రాఖీ కడుతున్న సోదరి


కొందుర్గు: అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు


కడ్తాల్: మైసిగండిలో రాఖీ కడుతున్న సోదరి


కందుకూరు: పీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డికి రాఖీ కడుతున్న సోదరి హేమలత


షాద్‌నగర్ అర్బన్: రాఖీ కట్టిన సోదరీమణులతో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి


శంకర్‌పల్లిలో సోదరులకు రాఖీ వేడుకలో చిన్నారులు


కేశంపేట: సోదరులకు రాఖీ కడుతున్న సోదరి


మంచాల: ఆరుట్లలో అన్నయ్యకు రాఖీ కడుతున్న చెల్లెలు


గండిపేట మండలం వట్టినాగులపల్లిలో రక్షాబంధన్ వేడుక


కడ్తాల్: మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డికి రాఖీ కడుతున్న ఆయన సోదరి దీపికరెడ్డి


చేవెళ్లలో అన్నాతమ్ముళ్లకు రాఖీ కడుతున్న సోదరి


చేవెళ్ల: అమెరికాలో సోదరితో రాఖీ కట్టించుకుంటున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామేశ్వర్‌రెడ్డి

రైతు వేదిక.. నిర్వహణ వేదన!

(ఐదో పేజీ తరువాయి)

అందించింది. ఐదు నెలల పాటు రూ.3వేల చొప్పున అందించిన ప్రభుత్వం.. ఆ తర్వాత రూ.9వేలకు పెంచింది. అప్పటినుంచి ఇప్పటి వరకు రూ.2.5కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. విద్యుత్ చార్జీలు, పారిశుధ్య నిర్వహణ, మరమ్మతులు, స్టేషనరీ, రైతు శిక్షణ, తాగునీటి సౌకర్యాలకు నిధులు ఖర్చు చేయాల్సి ఉండగా ప్రభుత్వం నిధులు విడుదల చేయక తాము ఇబ్బందులకు గురవుతున్నామని వ్యవసాయ అధికారులు(ఏవో), వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు) వాపోతున్నారు. ఒక్కో రైతు వేదికకు రూ.2.79లక్షలు రావాల్సి ఉందని, సొంత డబ్బులను రైతువేదికల నిర్వహణకు ఖర్చు చేస్తున్నామంటున్నారు. ఒక్కో వేదికకు రూ.10వేల నుంచి 12వేల విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని చెబుతున్నారు. రైతు సమావేశాలు జరిగిన సందర్భంలో తాగునీరు, చాయ్‌కి కూడా డబ్బులు లేవని ఏఈవోలు వాపోతున్నారు. ఒక్కో కేంద్రానికి మినీ భూసార పరీక్ష ల్యాబ్ కిట్లను ఇచ్చి వీటి ద్వారా వేదికల్లో పరీక్షలు చేయాల్సి ఉన్నా నిధులు విడుదల లేకపోవడంతో ఈ ప్రక్రియ కూడా అటకెక్కింది.

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణకు..

శాస్త్రవేత్తలు, వ్యసాయాధికారులు, రైతులు సమావేశమై సాగు సమస్యలు, ఆధునిక పద్ధతులపై చర్చించేందుకు వీలుగా రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి విడతగా జిల్లాలో మొయినాబాద్, చిలుకూరు, కందుకూరు, మంచాల, నందిగామ, శంషాబాద్, మల్కారం, రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల కోసం ఎంపిక చేశారు. ప్రతి మంగళవారం రైతు నేస్తం నిర్వహిస్తున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడి సాగు విధానం, చీడపీడల నివారణ, పథకాలు తదితర వాటిపై సలహాలు ఇచ్చేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇది బాగానే ఉన్నా 35నెలలుగా నిర్వహణ నిధులు విడుదల చేయకపోతే ఎలా అని ఏఈవోలు ప్రశ్నిస్తున్నారు.

పండుగ పూట.. బస్సులు కిటకిట


ఇబ్రహీంపట్నం చౌరస్తా సాగర్ రహదారిపై వాహనాల బారులు

(ఐదో పేజీ తరువాయి)

పోటీపడ్డారు. బస్సుల్లో సీట్లు లభించక, కాలుపెట్టే జాగలేక తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని షాద్‌నగర్ ఆర్టీసీ డిపోనుంచి హైదరాబాద్, మహబూబ్‌నగర్‌లకు స్పెషల్ బస్సులను నడిపి అధిక చార్జీలు వసూలు చేశారు. హైదరాబాద్‌కు రూ.80 చార్జి ఉండగా, రూ.110 తీసుకున్నారు. మహిళలకు ఇస్తున్న జీరో టికెట్లను వీటిల్లో వర్తింపజేయలేదు. ఇలా అన్ని రూట్లలో ఎక్స్‌ప్రెస్ బస్సులకు 50శాతం అదనంగా చార్జీలు వసూలు చేశారు. షాద్‌నగర్ డిపోలో నిత్యం నడుస్తున్న 89 బస్సులు సరిపోక, అదనపు బస్సులను నడిపించాల్సి వచ్చిందని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు.

ఇబ్రహీంపట్నంలో ట్రాఫిక్ జామ్

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీతో సహా మండలంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రాఖీలు, మిఠాయి విక్రయాలు జోరుగా సాగాయి. హైదరాబాద్ నుంచే కాకుండా చుట్టు పక్కల ప్రాంతాల వారు పండుగ నేపథ్యంలో రాకపోకలు సాగించడంతో ఇబ్రహీంపట్నంలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై వాహనాలు బారులు దీరడంతో ట్రాఫిక్ స్థంభించింది.

నేడు తండాలో తీజ్ వేడుకలు

కడ్తాల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): కొండ్రిగాని బోడు తండాలో తీజ్ వేడుకలు ఆదివారం నిర్వహిస్తామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యానాయక్ తెలిపారు. ఈ వేడుకలకు తండా వాసుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి, ఇతర నాయకులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం సభను విజయవంతం చేయాలి

కందుకూరు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఈ నెల 10(నేడు) మండల కేంద్రంలో నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం కందుకూరు మండల రెండో మహాసభను విజయవంతం చేయాలని సంఘం మండల అధ్యక్షుడు బండి సత్తయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ కోరారు. శనివారం వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని


కందుకూరులో మాట్లాడుతున్న బుట్టి బాల్‌రాజ్, బండి సత్తయ్య

డిమాండ్ చేశా రు. కార్మికుల నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తూ తీరని అన్యాయం చేస్తోందన్నారు. కందుకూరులో ఆదివారం నిర్వహించే మమహాసభకు ప్రతీ భవన నిర్మాణ కార్మికుడు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి శ్రీరాములు, నాయకులు జి.లక్ష్మయ్య, కె.యాదయ్య, బండి రాములు, నర్సింగ్, జనార్ధన్, భాస్కర్, దశరథ్, శ్రీనివాస్, సత్తయ్య, గిరి, శ్రీకాంత్, కృష్ణ, యాదయ్య, నరసింహ, సత్తయ్య, సలీం పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం


ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో నాయకులు

ఆమనగల్లు, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అని పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కాల లక్ష్మణ్, నియోజకర్గ కో-కన్వీనర్ గోరటి నర్సింహ అన్నారు. ఈ నెల 11న బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా విజయవంతానికి శనివారం ఆమనగల్లు పరిధి 3వ వార్డు నుచ్చుగుట్ట, సాకిబండ తండాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ధర్నాకు సంబంధించి రూపొందించిన కరపత్రాలు, వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ 11ఏళ్ల పాలనలో దేశం అద్భుత విజయాలు సాధించిందన్నారు. బీజేపీతోనే సుస్థిరాభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల పేరుతో ప్రజలను మోసగించిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం కో-కన్వీనర్ రవిరాథోడ్, నాయకులు బాలునాయక్, రాములు, హాథీరామ్, మణిపాల్, శ్రీను, జగన్, హీరా, శాలిని, బుజ్జి పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

యాచారం, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): జూన్ నెల 5వ తేదీ నాటికి కొత్త పట్టాపాస్ పుస్తకాలున్న రైతులు బీమా కోసం ఈ నెల 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రవినాథ్ శనివారం తెలిపారు. బీమా దరఖాస్తు, ఆధార్‌కార్డు, పట్టాపాస్ పుస్తకం, నామినీ ఆధార్‌కార్డుల జిరాక్స్‌లు తేవాలని కోరారు. రైతులు వారి గ్రామ క్లస్టర్ రైతు వేదికల్లో దరఖాస్తులందజేయాలని సూచించారు.

ఆమనగల్లు: కొత్తగా పాసుపుస్తకాలు వచ్చి రైతు బీమా దరఖాస్తు చేసుకొని రైతులు ఆమనగల్లు వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల రైతు వేదికల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమనగల్లు ఏడీఏ శోభారాణి తెలిపారు. రైతు బీమా దరకాస్తు చేసుకునే రైతులు 18-59 సంవత్సరాల్లోపు ఉండాలన్నారు. పట్టా పాసుపుస్తకం, రైతు, నామినీల ఆధార్‌ల జిరాక్స్ కాపీలతో ఈ నెల 12వ తేదీ వరకు ఏఈవోలను సంప్రదించాలని ఆమె సూచించారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతుంది


జెండావిష్కరణలో యూత్ కాంగ్రెస్ నాయకులు

శంకర్‌పల్లి, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని శంకర్‌పల్లిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకిచ్చిన హామీలను సీఎం ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. యూత్‌కాంగ్రెస్ బలోపేతానికి యువత కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రఘునందన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివ, అస్లాం, కాంతిరెడ్డి ఉన్నారు.

కస్తూర్బా పాఠశాలకు సీసీ కెమెరాల వితరణ


సాదిక్

కొందుర్గు ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): కస్తూర్బా పాఠశాలల్లోని బాలికల భద్రత కోసం షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ రూ.90వేలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్వో షకీన నిస్సీ దాత సాదిక్‌కు ధన్యవాదాలు తెలిపారు.

సన్మార్గంతోనే దైవానుగ్రహం


విరాళం ఇస్తున్న వినోద్‌గౌడ్

కడ్తాల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): సన్మార్గంతోనే దైవానుగ్రహం లభిస్తుందని గౌడ సంఘం జిల్లా నాయకుడు, బీఆర్ఎస్ నేత, మాజీ ఉపసర్పంచ్ వినోద్‌గౌడ్ అన్నారు. ముద్విన్ గ్రామంలో నిర్మించే పెద్దమ్మ ఆలయ నిర్మాణం, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్ఠ కోసం శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన రూ.22వేలు విరాళాన్ని నిర్వాహకులకు అందించారు. ఆలయ నిర్మాణం, పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన నిర్వాహకులను అభినందించారు. సర్దార్ పాపన్నగౌడ్ పోరాట పటిమను కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్యగౌడ్, రైతులు యాదయ్యగౌడ్, పర్వతాలు, జంగయ్య, గోపాల్‌గౌడ్, జంగయ్య, శ్రీను, వెంకటేశ్, యాదయ్య, నరసింహ, రాంచంద్రయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం'

తలకొండపల్లి, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): వైద్య చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహాయ నిధి వరం వంటిదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వెంకటాపూర్‌నకు చెందిన జంగమ్మకు ఎమ్మెల్యే నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ కింద రూ.60వేలు మంజూరయ్యాయి. శనివారం సదరు కుటుంబానికి ప్రభాకర్‌రెడ్డి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం, నాయకులు మంజునాథ్, దీక్షిత్, శశాంక్, సాయిలు ఉన్నారు.

క్రైం కార్నర్

వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం


మృతి చెందిన శివకృష్ణ(ఫైల్)

కడ్తాల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియన వాహనం ఢీకొని యువకుడు మృతిచెందాడు. కడ్తాల సమీపంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సీఐ గంగాధర్ తెలిపినన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరుకు చెందిన శివకృష్ణ హైదరాబాద్‌లో టిప్పర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శివకృష్ణ సోదరి స్వప్న పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చేరిందన్న సమాచారంతో శివకృష్ణ బైక్‌పై గ్రామానికి బయల్దేరాడు. కడ్తాల సమీప రాఘవేంద్ర హోటల్ వద్ద శనివారం తెల్లవారు జామున గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడ్డ శివకృష్ణను కల్వకుర్తిలోని ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు తలకు బలమైన గాయడంతో శివకృష్ణ మృతి చెందినట్లు నిర్ధారించారు. శివకృష్ణ తల్లి సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ వివరించారు.

డీసీఎం ఢీకొని వ్యక్తి ...

శంషాబాద్ రూరల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రషీద్‌గూడకు చెందిన మంచర్ల సిద్ధులు(45) శనివారం ఉదయం గ్రామం నుంచి కూరగాయలు తీసుకుని బైక్‌పై మార్కెట్‌కు బయల్దేరాడు. తొండుపల్లి వద్ద యూటర్న్ తీసుకుంటున్న సమయంలో షాద్‌నగర్ వైపు నుంచి శంషాబాద్ వైపు వస్తున్న డీసీఎం వ్యాన్(టీఎస్07యూజీ3608) అతడిని ఢీకొంది. దీంతో సిద్ధులు అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి అనంతరం కుటుంబీకులకు అప్పగించారు. ఇంటికి పెద్దదిక్కు మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

శంషాబాద్ రూరల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందిన సంఘటన శనివారం ఆర్జీఐఏ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మదన్‌పల్లి తండాకు చెందిన లక్ష్మి(42) మూడు రోజుల క్రితం కిడ్నీలో రాళ్లున్నాయని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరింది. డాక్టర్లు ఆపరేషన్ చేసిన అనంతరం ఆరోగ్యం విషమించి మృతిచెందింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే చనిపోయిందని ఆమె బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు చేరుకొని ఇరువర్గాలను శాంతింపజేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి

షాబాద్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పీసరి సతీష్‌రెడ్డి అన్నారు. శనివారం రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, నాగరకుంట, కక్కులూర్, ఏట్లఎర్రవల్లి గ్రామాల్లో బూత్ కమిటీ సమావేశాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీకి ప్రజల్లో ఆదరణ ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో పోటీ చేసి సత్తా చాటాలన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మద్దూరి మాణయ్య, ప్రధాన కార్యదర్శులు హరీష్, రాజీవ్‌రెడ్డి, వివిధ బూత్‌స్థాయి అధ్యక్షులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


సమావేశంలో రత్నం, నాయకులు, కార్యకర్తలు